ఉత్సవాలకు వేళాయె!

- నేటి నుంచి చరికొండ వేణు గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో కొలువైన వేణుగోపాల స్వామి వారు

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండలో కొలువై యున్న శ్రీవేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు ఆరురోజులపాటు కొనసాగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ కొలువు దీరిన స్వామి వారు భక్తుల కోరిన కోర్కెలు తీరుస్తాడని నమ్మిక. దీంతో ఈ ఉత్సవాలకు సమీప మండలాలైన కందుకూరు, యాచారం, ఇబ్రహీంపట్నం, దేవరకొండ, చింతపల్లి, ఆమనగల్లు, మాడ్గుల తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకుంటారు.

ఉతవ్సాల వివరాలు

తేది	పూజలు
22న	అంకురార్పణ
23న	ధ్వజారోహణం, భేరిపూజ, దేవతాహ్వానం
24న	మోహినీ సేవ, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, గరుడ సేవ, ఎదురుకోలు
25న	కల్యాణోత్సవం, రథోత్సవం
26న	అభిషేకం, లంకాదహనం
27న	పూర్ణాహుతి, చక్రతీర్థం, . ధ్వజావరోహణం, పవలింపు సేవ

‘అపూర్వ’ సమ్మేళనం



1995-96 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆకుతోటపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

కడ్తాల్: మండల పరిధిలోని ఆకుతోటపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1995–96 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల మంగళవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. మైసిగండి మైసమ్మ ఆలయ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 28 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రులందరూ జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. వారు చదువుకున్న పాఠశాల అభివృద్ధితో పాటు, పలు సేవా కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించుకున్నారు. అనంతరం మైసిగండి మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

క్లుప్తంగా

ఘనంగా మాతృభాష దినోత్సవం



తెలుగు ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పరమేశ్ తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రపంచ మాతృ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీఆర్టీయూ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు వర్కాల పరమేశ్ ఆధ్వర్యంలో ఆదిబట్ల జెడ్పీహెచ్ఎస్ భాషోపాధ్యాయుడు జంగయ్యను శాలువా, పూలమాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం భారతి, ఉపాధ్యాయులు రామ్మోహన్, బుచ్చయ్య, అశోక్, విజయలక్ష్మి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి



అక్రమ్ పాష(ఫైల్)

యాచారం: గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందాడు. వివరాల ప్రకారం.. మాల్ గ్రామానికి చెందిన షేక్ అక్రమ్ పాష(45) ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మాల్‌లోని తన నివాసంలో సోమవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఛాతిలో నొప్పి వస్తోందని కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. దీంతో ఆయన్ను వెంటనే మాల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న రాత్రి మృతి చెందాడు. అక్రమ్ పాష అంత్యక్రియల నిమిత్తం ఇబ్రహీంపట్నం డిపో నుంచి రూ.20వేల నగదు అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒరుగంటి యాదయ్యగౌడ్ అక్రమ్ పాష మృతదేహంపై పూలమాలలేసి నివాళుర్పించారు.

ఎంపీడీఓ ఆకస్మిక పర్యటన

ఆమనగల్లు: మండల పరిధిలోని రాంనుంతల గ్రామంలో మంగళవారం ఎంపీడీఓ ఫారూక్ హుస్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం నర్సరీ, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలను పరిశీలించారు. ఈజీఎస్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోన శ్రీనునాయక్, మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మదనాపురం వెంకటయ్య అకస్మాత్తుగా మృతిచెందాడు. మంగళవారం జీఎస్ఆర్ యువసేన నాయకులు మృతుని కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలను మృతుని కుటుంబ సభ్యులకు జీఎస్ఆర్ యువసేన నాయకులు అందించారు. శేఖర్, ప్రశాంత్, శ్రీధర్, జగన్, శ్రీశైలం, మల్లేశ్, రాకేశ్, రాజేశ్, శివ, సిద్దు తదితరులు పాల్గొన్నారు. ఆచారి సేవాదళం ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

‘కంటి వెలుగు’ వినియోగించుకోవాలి



మంచాల: కంటివెలుగు ప్రారంభోత్సవంలో ప్రజా ప్రతినిధులు

మంచాల: మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండుగౌడ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 26వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, డాక్టర్లు శ్రీధర్, ప్రదీప్, సతీశ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

408 మందికి కంటి పరీక్షలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో కంటి వైద్య శిబిరం, హర్యానాయక్ తండా కంటి వైద్య శిబిరంలో మంగళవారం 408 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన వారి కందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు కల్పన, స్నేహ, సైదమ్మలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున్, హెచ్ఏ మల్లయ్య, రామచంద్రయ్య, నర్సింహ, రవి కుమార్, శివకుమార్, నాగమల్లీశ్వరి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

తుర్కయంజాల్: సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని సేవాలాల్ మహరాజ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నరేశ్, వెంకన్న, శ్రీనివాస్, రాజేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ‘ఐక్యత’



ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ

ఫౌండేషన్ ఛైర్మన్ రాఘువేందర్‌రెడ్డి

ఆమనగల్లు: కల్వకుర్తి నియోజక వర్గ ప్రజలకు ఐక్యత ఫౌండేషన్ అండగా ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఉపాధి కల్పించడమే ధ్యేయమని ఆయన చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలో ఐక్యత ఫౌండేషన్ కార్యలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆమనగల్లులోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం నుంచి చేపట్టిన ర్యాలీని మంగళవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ఫౌండేషన్ తరఫున పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జుక్యూటివ్ డైరెక్టర్ వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, సత్యం, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్సు సర్వీసులు పునరుద్ధరించండి

టీఎస్ ఆర్టీసీ ఎండీకి నక్కర్తమేడిపల్లి గ్రామస్తుడి లేఖ

యాచారం: యాచారం మండలంలోని పలు గ్రామాలకు గతంలో మాదిరిగా ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన పొద్దుటూరి రవీందర్‌గుప్తా మంగళవారం టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు లేఖ రాసారు. మండలంలోని నక్కర్తమేడిపల్లి, తాడిపర్తి, కుర్మిద్ద, మంతన్‌గౌరెల్లి, మొండిగౌరెల్లి తదితర గ్రామాలకు గతంలో ఆర్టీసీ బస్సులు వచ్చేవని వాటిని ఇప్పుడు నిలిపివేయడంతో గ్రామస్తులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు, గ్రామాభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి జగన్, మార్కెట్ డైరెక్టర్ లాయక్అలీ, నోడల్ అధికారి జంగయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్ వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన గూడెపు యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సత్యం, రమణ, శ్రీను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

ఆమనగల్లు: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన మేదరి యాదమ్మ ఇంటి నిర్మాణానికి రజకసంఘం నాయకుడు నాగిళ్ల జగన్ చేయూతనందించాడు. యాదమ్మ ఇంటి నిర్మాణానికి నాగిళ్ల జగన్‌ను కలిసి యాదమ్మ సాయం కోరగా వెంటనే గృహ నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివకుమార్, మహేశ్, బాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో సీసీరోడ్లు

సర్పంచ్ సంగీత



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

తలకొండపల్లి: రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ సంగీతా శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెల్జాల్‌లో ఆమె మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, స్థానిక నాయకులతో కలిసి సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరైన రూ. 20లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టుతున్నట్లు సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబర్ రహ్మాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవికుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస మూర్తి, ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ సభ్యుడు అంబాజీ, కార్యదర్శి శరత్ కుమార్, దస్తగిరి, శ్రీను, రాజు, రవి, సత్యం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మంచాల: గ్రామ అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆరుట్లలో వేంకటేశ్వర కాలనీలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, వార్డు

ప్రజాగోస పట్టించుకోరా..?

సర్పంచ్‌లు హబీబుద్దీన్, సంతోష

యాచారం: కొత్తపల్లి గ్రామంలోని బొక్కల కంపెనీని మూసేయాలని 20 రోజులుగా దీక్షలు చేపడుతున్నా అధికారులకు పట్టింపు లేదని కొత్తపల్లి, తక్కళ్లపల్లి సర్పంచ్‌లు హబీబుద్దీన్, సంతోష ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ మూసివేతకు గ్రామస్తులు చేపట్టిన దీక్ష మంగళవారంతో 20 రోజులకు చేరింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉప సర్పంచ్ జగన్, వార్డు సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులు ఐలయ్య, జంగయ్య, సత్యనారాయణ, జంగయ్య, నారయ్య, శివ, అనంత్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

కంపెనీ మూసివేతకు హామీ ఇవ్వండి

పీసీబీ అధికారులతో అన్మాస్‌పల్లి గ్రామస్తులు

కడ్తాల్: అన్మాస్‌పల్లి గ్రామస్తులతో మంగళవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైదరబాద్, చెన్నై, కోల్‌కతా, ముంబై, న్యూ ఢిల్లీ, బెంగళూరుకు చెందిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్‌ఫోర్స్ అధికారులతో గ్రామానికి చెందిన కంబాల పరమేశ్, జెడ్పీటీసీ దశరథనాయక్, పలువురు గ్రామస్తులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎక్స్‌ప్లో ప్యాబ్ మెటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వల్ల కలుగుతున్న నష్టాలు, కంపెనీ మూసివేతకు వచ్చిన ఫిర్యాదులపై చర్చించారు. త్వరలోనే పూర్తి వివరాలు సేకరించి సరైన నిర్ణయం తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కంపెనీ మూసివేతకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాఘవేందర్, శ్రీను, కృష్ణయ్య, గిరి, మహేశ్, దేవ్లా, శ్రీనునాయక్, కుమార్‌గౌడ్, రామకృష్ణ, నరేందర్, నర్సింహ, సురేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులా..?

ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఫరీద్

ఆమనగల్లు: ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపినా.. ఎమ్మెల్యేల అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..? అని ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఎండీ ఫరీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తన అనుచరులతో మంగళవారం యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై దాడి చేయించడం హేయనీయమన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు నల్ల మాస్కులు ధరించి మౌన పోరాటం చేశారు. అనంతరం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతపాలన సాగిస్తోందని ఆరోపించారు. ప్రశ్నించేవారిపై దాడులు చేస్తే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మహేశ్, ఈశ్వర్, మల్లేశ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

సీఎం దిష్టిబొమ్మ దహనం

మాడ్గుల: మండల కేంద్రంలో మంగళవారం రేవంత్ మిత్రమండలి నాయకులు, కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న యువజనకాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై టీఆర్ఎస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా మాడ్గులలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగయ్య, నాయకులు కృష్ణయ్యగౌడ్, అంజయ్య, భాస్కర్ హుస్సేన్, గోవింద్‌రెడ్డి, విజయ్,

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడా సామగ్రి అందజేస్తున్న నాయకులు

హయత్‌నగర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పసుమాముల మాజీ సర్పంచ్లు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, చర్లపల్లి శంకరయ్యగౌడ్ అన్నారు. మంగళవారం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కళానగర్‌లో ట్రీజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందన్నారు. ట్రీజ్ అధ్యక్షుడు రేపల్లె మదన్ మాట్లాడుతూ.. క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామ, మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గగనం శేఖర్, మోతె అప్పన్న, దూపం రాజు, కృపారావు, పుల్లయ్య, వలంటీర్లు వెంకటేశ్, నాగప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ల జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, బీఆర్ఎస్‌కేవీ అనుబంధ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్‌ల మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశ్, మండలాధ్యక్షుడిగా కాకి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడిగా రమణ, సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా వంకూరి నరసింహ, కార్యదర్శులుగా చిన్నారెడ్డి, కమిటీ సభ్యులుగా జంగయ్య, చంద్రయ్య ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గట్టుఇప్పలపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం కృష్ణయ్య, ఎస్ఎంసీ చైర్మన్ జంగయ్య, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, ఉప సర్పంచ్ బాలస్వామి, శ్రీధర్, రాములయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేందర్, వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రేమయ్య, అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న జాతర

కడ్తాల్: మండల పరిధిలోని ఏక్వాయిపల్లి మల్లన్న గుట్టపై వెలసిన మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం, ఒగ్గుకథ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రధాన ధర్మకర్త బి.ఎట్టయ్యయాదవ్, వెంకటేశ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రైతుబీమాతో అన్నదాతలకు ధీమా



ఇబ్రహీంపట్నం రూరల్: కప్పపహాడ్ గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం తుర్కగూడలో ప్రశాంత్‌రెడ్డికి గజమాల వేసి స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

- మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి
- 400 కిలోమీటర్లు పూర్తైన ప్రగతినివేదన పాదయాత్ర

ఇబ్రహీంపట్నం రూరల్: రైతు బీమా అన్నదాతలకు కొండంత ధీమాగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి అన్నారు. 31 రోజులుగా కొనసాగుతున్న పాదయాత్ర మంగవారంతో 54గ్రామాల్లో 410కిలోమీటర్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఆయనకు కప్పపహాడ్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో వృద్ధులు, దివ్యాంగులను కలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజలకు వివరించేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కప్పపహాడ్ గ్రామానికి ఎనిమిదేళ్లలో రూ.7.38 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.5.80 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గ రాములు, సర్పంచ్ హంసమ్మ, ఉప సర్పంచ్ మునీర్, ఎంపీటీసీ సభ్యుడు భరత్‌రెడ్డి, నాయకులు సతీశ్, శివ, మల్లారెడ్డి, నిట్టు జగదీశ్వర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కగూడలో ఘన స్వాగతం

ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తనయుడు చేపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర 400 కిలోమీటర్లు దాటి సోమవారం రాత్రి తుర్కగూడ గ్రామానికి చేరుకుంది. ఎంపీపీ కృపేశ్, సర్పంచ్ కత్తుల పవిత్రకుమార్, ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక బుగ్గరాములు, మంద సురేశ్‌లు గజమాల వేసి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి స్వాగతం పలికారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన గ్రామంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. గ్రామ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అంతర్గత రోడ్లు, యూజీడీ పనులకు, వీధిదీపాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఎల్మినేడు విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ప్రత్యేక ఫీడర్ లైన్ గ్రామానికి వేయించేందుకు, తుర్కగూడ నుంచి ఎర్రగుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.